www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
07 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## రాష్ట్రంలో ప్రభుత్వం మారాల్సిన సమయం ఆసన్నమైంది

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- సనత్ నగర్ కాంగ్రెస్ లోకి పలుపార్టీ నేతల చేరిక

4



## విద్యార్థిని వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు ఎక్కడ ?

ఇటీవలే ది ఇఫ్లూ అండ్ ఫారేన్ లాంగ్వేజస్ యూనివర్సిటీ ( ఇఫ్లూ ) లో ఇటీవలే ఒక విద్యార్థిని లైంగిక వేధింపులు జరిగాయి.

2



# కారు గుర్తుకే ఓటేద్దాం

- బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపుదాం
- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజక వర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో సాద దానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో హైదర్ నగర్ గ్రామంలోని స్థానికులతో కలిసి ఇంటింటి ప్రచారంలో డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సోమవారం ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సం



దర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకి వుండాలని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని ముక్త కంఠంతో నినదించారు. నిత్యం అందుబాటులో ఉంటూ ,మనకి అన్ని విధాలుగా అండగా ఉంటారని, హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారన్నారు.మంచి మనసున్న వ్యక్తి మన ఆరెకపూడి గాంధీ అని,గాంధీని మళ్ళీ అఖండ మెజారిటీతో గెలిపించుకోని అసెంబ్లీ కి పంపుదామని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,పార్టీ నాయకులు సాద దానయ్య, సాద బాలయ్య, నక్క శ్రీనివాస్, గుంజరి కృష్ణ,సాద రమేష్,డారుపల్లి అనీల్, మాధవి,స్వప్న రెడ్డి,రేణుక, విమల,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు ,శ్రేయభిలాషులు ,అభిమానులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ కాంగ్రెస్ ప్రచారంలో సుజిత్ గౌడ్ ఎక్కడ?

- మధుయాష్కీని స్వాగతించిన మొదటి బీసీ యువనేత
- తీరా ఎలక్షన్ క్యాంపెయిన్‌లో కనుమరుగు..
- అభ్యర్థి విస్మరిస్తున్నడా?.. రెడ్డిల మధ్య నలిగి పోతుండా?
- సుజిత్‌కు ప్రియారిటీ ఇవ్వాలంటున్న యూత్ లీడర్లు



**విశాల భారతి, ఎల్బీనగర్:** ఇప్పుడు ఎల్బీనగర్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది. యాష్కీని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక కాంగ్రెస్‌పార్టీ లీడర్లు, యూత్ నాయకులు కులమతాలకతీతంగా భారీ సంఖ్యలో కాలనీల్లో ప్రచారంలో పాల్గొంటున్నారు. కానీ మొదట్లో ఎల్బీనగర్ కాంగ్రెస్‌అభ్యర్థిగా మధుయాష్కీగౌడ్ పోటీ చేస్తున్నారని, ఆయన పీసీసీ కి దరఖాస్తు చేశారన్న విషయం తెలిసిన వెంటనే ఆయన రాక ఎల్బీనగర్‌కు అవసరమని నినదించిన

..మిగతా | 4 | లో



## అభివృద్ధి పేరుతో దోపిడీ చేస్తున్న పాలకవర్గాలు

అభివృద్ధి పేరుతో పాలకవర్గాలు రాష్ట్రాన్ని దోసుకుంటున్నారని ఎంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్ది కాయల ఓంకార్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి తన బయోడేటాను అందించి నామినేషన్ దాఖలు చేశారు.

5



## హయత్ నగర్‌లో మద్యం పట్టివేత

పర్మిషన్ లేకుండా లిక్కర్ బాటిల్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఎక్సైజ్ ఆఫీసర్లు సోమవారం కేసు నమోదు చేశారు. ఎక్సైజ్‌సీఐ టి. లక్ష్మణ్‌గౌడ్ వివరాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ ఆఫీసర్లు పర్మిషన్‌లేని

6



## అన్నా వెల్కమ్.. ఘన విజయం సాధిద్దాం

- చేరిక మాకు మరింత బలం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు సపాన దేవ్ చేరికతో బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన సపనాదేవ్ నివాసానికి మంగళవారం ఉదయం ఎమ్మెల్యే

..మిగతా | 2 | లో

## అడ్డగోలుగా మాట్లాడటం గొప్పకాదు



- ఇచ్చిన హామీలు నెరవేర్చి మొగోళ్ళని నిరూపించుకోండి.
- "కేటీఆర్" రోడ్ షో లో వ్యాఖ్యలపై కాంగ్రెస్ కౌంటర్.
- ఓటమి భయంతోనే షాద్ నగర్ కు రెండోసారి కేటీఆర్.

**షాద్‌నగర్,విశాలభారతి:** ఎన్నికలలో ప్రచారం కు తెలంగాణకు వస్తున్న ఆయా పార్టీల నేతలపై అడ్డగోలుగా నోరు పారేసుకుంటున్న తెలంగాణ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అడ్డగోలుగా అవతలి వాళ్ళను మొగోళ్ళు అని మాట్లాడటం గొప్పకాదు ,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మొగోళ్ళని

..మిగతా | 2 | లో




# అన్నా వెల్కమ్.. ఘన విజయం సాధిద్దాం

- మీ చేరిక మాకు మరింత బలం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు సపాన దేవ్ చేరికతో బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో మరింత బలం చేకూరిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన సపనాదేవ్ నివాసానికి మంగళవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పై నమ్మకంతో టిటిడిపి మాజీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర నాయకులు సపనా దేవ్ లు బిఆర్ఎస్ లో చేయడం ఎంతో సంతోషకరమన్నారు. వీరి అనుభవం పటాన్ చెరు నియోజకవర్గంలో ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. మాజీ ఎంపీపీ స పానదేవ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గాన్ని దశాబ్ద కాలంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హ్యాట్రిక్ విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అమీన్ పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, నర్రా బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థిని వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు ఎక్కడ ?

- ఇఫ్లూలో విద్యార్థుల ఆందోళన
- మద్దత్తుగా విద్యార్థి సంఘాలు, పలువురు అరెస్ట్

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఇటీవలే ది ఇఫ్లూ అండ్ పారేన్ లాంగ్వేజస్ యూనివర్సిటీ ( ఇఫ్లూ ) లో ఇటీవలే ఒక విద్యార్థిని లైంగిక వేధింపులు జరిగాయి. అందుకు బాధ్యులను అరెస్ట్ చేయాలని ఇఫ్లూ విద్యార్థులు యూనివర్సిటీ గేట్ నెంబర్ 2 నిరవధిక దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఇఫ్లూ విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ. వీసీ రాజీనామా చేయాలని, ప్రోక్టర్ బోర్డ్ ను రద్దు చేసి నూతన బోర్డ్ ను ఏర్పాటు చేయాలని, స్పర్శ్ కమిటీ లో విద్యార్థినిలకు చోటు కల్పించలని డిమాండ్ చేశారు. సదరు విద్యార్థిని పై లైంగిక వేధింపులు జరిగిన ఇన్ని రోజులు అవుతున్న నిందితులను ఎందుకు గురించలేదన్నారు. అధికారుల వైఫల్యంపై విద్యార్థులు ఉద్యమిస్తే వారిపై కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. విద్యార్థులు నినాదాలతో దీక్ష స్థలం మారుమోగింది. వీరికి మద్దతుగా వచ్చిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్,ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, ఓయూ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ లు వచ్చారు.వీరిని, ఇఫ్లూ విద్యార్థులను ఓయూ పోలీసులు అరెస్ట్ చేసి నల్లకుంట ,అంబార్ పెట్ ,పోలీసులు స్టేషన్ కు తరలించారు. వీరికి మద్దతు ఐద్వా రాష్ట్ర నాయకురాళ్ళు కె.ఎన్.ఆశ లత, ఆర్.అరుణ జ్యోతి,సంధ్యక్క,ప్రొపెసర్ పద్మజ షా, కృష్ణ కుమారి ,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓయూ విద్యార్థి నరసింహ

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, ఉన్నత విద్యావంతుడు వలిగొండ నర్సింహ విద్యార్థి దశ నుండి దళిత బహుజన ఉద్యమాలలో క్రియాశీలక పోరాటాలు చేస్తూ,ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ గా, తెలంగాణ పొలిటికల్ జాక్ రాష్ట్ర అధ్యక్షుడిగా నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడుతూ, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో విద్య ఉద్యోగ రంగాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉద్యమ స్ఫూర్తితో ప్రశ్నిస్తున్నారు.''నఫ్రత్ చోడో' అనే నినాదంతో రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రపై వలిగొండ నరసింహ పలు ప్రధాన పత్రికల్లో వ్యాసాలు వ్రాశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరు గ్రామానికి చెందిన వలిగొండ నరసింహ ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే నిరుద్యోగ, కార్మిక, కర్షక సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యం అని భావిస్తూ ప్రతి ఒక్క తెలంగాణ పౌరుని యొక్క భవిష్యత్ కు కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పిస్తుందని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మరియు రాజగోపాల్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఏపూరు గ్రామ పర్యటన సందర్భంగా వేముల వీరేశం వలిగొండ నరసింహ ని కాంగ్రెస్ పార్టీ



లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తన నివాసంలో కండువా కప్పి వలిగొండ నరసింహ కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొని రావడానికి బాధ్యతగా తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.



# అడ్డగోలుగా మాట్లాడటం గొప్పకాదు

- ఇచ్చిన హామీలు నెరవేర్చి మొగోళ్ళని నిరూపించుకోండి.
- "కేటీఆర్" రోడ్ షో లో వ్యాఖ్యలపై కాంగ్రెస్ కౌంటర్.
- ఓటమి భయంతోనే షాద్ నగర్ కు రెండోసారి కేటీఆర్.

**షాద్ నగర్,విశాలభారతి:** ఎన్నికలలో ప్రచారంకు తెలంగాణకు వస్తున్న ఆయా పార్టీల నేతలపై అడ్డగోలుగా నోరు పారేసుకుంటున్న తెలంగాణ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అడ్డగోలుగా అవతలి వాళ్ళను మొగోళ్ళు అని మాట్లాడటం గొప్పకాదు,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మొగోళ్ళని నిరూపించుకోండని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. షాద్ నగర్ అసెంబ్లీలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మంత్రి కేటీఆర్ రెండవసారి షాద్ నగర్ కు వచ్చిన సందర్భంలో చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలపై చేసిన అభ్యంతరకర సవాళ్లకు కాంగ్రెస్ గట్టిగా జవాబు ఇచ్చింది. సోమవారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ కు చదువుకున్న సంస్కారం,ఇంకిత జ్ఞానం రెండు లేవని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలో మగాళ్లు లేరా? అన్న ప్రశ్నకు తాము సమాధానం చెబుతామని అన్నారు. షాద్ నగర్ రోడ్ షో సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తుండగా మసీదు నుండి అజా ప్రార్ధన వస్తే ఇంకిత జ్ఞానం లేకుండా అలాగే కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటని అదే రాహుల్ గాంధీ రోడ్ షోలో ప్రసంగిస్తున్న సమయంలో అజా ప్రార్ధన వస్తే ఆయన ప్రసంగం ఆపుకున్న మగాడని అన్నారు. టిఆర్ఎస్ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మగాళ్లయితే ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. దళితున్ని సీఎం చేస్తానన్న మీ తండ్రి కేసీఆర్ ఎందుకు దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదని,దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదనీ మగాళ్లయితే ఇచ్చేవారు కదా? అని ప్రతి జవాబులు విసిరారు. షాద్ నగర్ పట్టణంలో నెలరోజుల కిందటే ఎమ్మెల్యే అంజయ్య ప్రగతి ఆశీర్వాద సభకు వచ్చి 1700కు పైగా బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామని చెప్పుకున్నా, కేవలం ఇద్దరికీ మాత్రమే తాళాలు ఇచ్చి ఫోటోలు దిగారని మిగతా వారికి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని, మిగతా వారికి పట్టించుకోకపోవడం పట్ల మీరు మగాళ్ళ అని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీలో మగాళ్లు ఉంటే వెంటనే చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. అధికార మదం, అహంకారంతో విర్రవీగుతున్న కేటీఆర్ కు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

**ఓటమి భయంతోనే షాద్ నగర్ కు రెండోసారి కేటీఆర్**

షాద్ నగర్ అసెంబ్లీలో వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయం అయిందని సర్వే రిపోర్టుల ద్వారా గమనించి రెండోసారి కేటీఆర్ ను రోడ్ షో పేరిట రంగంలోకి దించారని అందుకే కేటీఆర్ మాటల్లో ఫ్రస్టేషన్ ఎక్కువైందని, ఏది పడితే అది మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మొదటిసారి వచ్చినప్పుడు కేటీఆర్ అంజయ్యను కొట్టే మగాడు ఈ భూమి మీద పుట్టలేదు. ఈ గడ్డ అంజయ్యది అని చెప్పడంతోనే ప్రజలు ఆయన ఓటమి తేల్చేశారని అన్నారు. షాద్ నగర్ గడ్డ ఏ రాజకీయ పార్టీది కాదని, ఇది ప్రజలదని అన్నారు. షాద్ నగర్ గడ్డను అంజయ్యకు రాసి ఇవ్వడానికి ఇది కేసీఆర్ జాగీర్ కాదని అన్నారు. ఇది ఎప్పటికీ ప్రజల గడ్డ అని ప్రజలకు సేవ చేసుకునేందుకే కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. ఇక అంజయ్యను కొట్టే ఏకైక మగాడి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హెచ్చరించారు.

**28 కేసులున్న క్రిమినల్ తో కలిశావు**

షాద్ నగర్ నియోజక వర్గంలో కొత్తూరు ఉమ్మడి మండలంలో భూ వ్యాపారం పేరిట స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి ఏకంగా క్రిమినల్ రికార్డుల్లో 28 కేసులు నమోదు అయ్యాయని అలాంటి వ్యక్తి నవీన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలో కలిసినప్పుడే ఆ పార్టీ పని అయిపోయిందని, కేటీఆర్ పరిస్థితి ఎంతవరకు వచ్చిందో అర్థం చేసుకోవాలని అన్నారు.ఒక క్రిమినల్ హిస్టరీ రికార్డు ఉన్న వ్యక్తిని బీఆర్ఎస్ పార్టీలో కలుపుకోవడంతో ఆ ప్రాంత ప్రజలంతా అట్టుడుకుతున్నారని, బీఆర్ఎస్ కు కనీసం వచ్చే ఓట్లు కూడా పోవడం ఖాయమని అన్నారు. నవీన్ రెడ్డి చేరికతో ఆ ప్రాంత ప్రజలకు ఎలాంటి భయం చూపుతున్నారని అన్నారు.

**కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ కోవర్టు..!**

బీఆర్ఎస్ పార్టీలో కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటేనని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి విమర్శించారు. టికెట్లు అమ్ముకున్న దొంగ అని రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేయడం కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ కె చెల్లిందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో శ్రీనివాస్ గౌడ్ ఉన్నా ఎప్పుడు ఎన్నికల సమయంలో టికెట్ల కోసం ఢిల్లీలో ఉండేవాడని, మిగతా సమయంలో గల్లీలో కూడా కనిపించని శ్రీనివాస్ గౌడ్ గత ఎన్నికల్లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కె చేశాడని, అతను టిఆర్ఎస్ కోవర్టు అని అన్నారు. శ్రీనివాస్ గౌడ్ ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి పనిచేయలేదని ఈ సందర్భంగా వివరించారు. వారి ఓట్లు వారి వ్యూహాలు టిఆర్ఎస్ కే సొంతమని ఇప్పుడు కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో పీసీసీ సభ్యులు బాబర్ ఖాన్,గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు, సీనియర్ నేత చెంది తిరుపతి రెడ్డి,కె.పురుషోత్తం రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, మధురాపురం ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాదేపల్లి సిద్ధార్థ, జితేందర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, అందే మోహన్, అందె శ్రీకాంత్ సయ్యద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# పింఛన్లు కాదు బతుకులు మార్చే ఉద్యోగాలు ఇవ్వండి

- తెలంగాణ మాత్రమే వచ్చింది.. మన బతుకులు మాత్రం మారలేదు.
- షాద్ నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెబాబయ్య.



**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలాంటి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తిరిగి కొలువుల కోసం మళ్ళీ యువత కొట్లాడాల్సివస్తుందని,పింఛన్లు కాదు బతుకులు మార్చే ఉద్యోగాలు ఇవ్వాలని, తెలంగాణ మాత్రమే వచ్చిందని బతుకులు మాత్రం మారలేదని యువత, ప్రజలు గోస పడుతున్నారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. సోమవారం షాద్ నగర్ ము కేశంపేట మండల పరిధిలోని లింగంధన,తొమ్మిదిరేకుల, కాకునూర్,కొండారెడ్డి పల్లి,పోమాలపల్లి,దేవునిగుడి తండా,ఇప్పలపల్లి, పాపిరెడ్డి గూడ,కంకరాళ్ళతండా, పుట్టోనిగూడగూడ, సంగెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాంతం, దేశం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అందుకే ప్రజల మద్దతు బీజేపీకి ఉందన్నారు. తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకొని, యావత్ తెలంగాణ పోరాడితే వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలోకి వెళ్లిందని, తెచ్చుకున్న తెలంగాణలో యువతకు ఉద్యోగాలు లేవు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఐదు ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పైసా వుందని కాని కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలవకుండా దాచిపెడుతుందని,రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని ఆయన విమర్శించారు.బీజేపీలో ఛాయ్ అమ్మేవాడు ప్రధాని అయ్యారు. అవడమే కాదు దేశప్రతిష్ట పెంచారు. బీజేపీలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యం ఉంటుంది. బీజేపీ అన్నీ వర్గాలకు అవకాశం ఉంటుంది.ఈనెల 30న జరిగే ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అయినా నాకు కమలం పువ్వుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రొల్లు రఘురాం గౌడ్, మోటె శ్రీనివాస్, సొప్పరి నర్సింహా, మధుసూదన్ గౌడ్, నర్సింహా, కానం ఉదయ్ గౌడ్,మణికంఠ,శివాజీ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం మారాల్సిన సమయం ఆసన్నమైంది

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- సనత్ నగర్ కాంగ్రెస్ లోకి పలుపార్టీ నేతల చేరిక







**సనత్ నగర్ ,విశాలభారతి:** అర్హులందరికీ అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందజేస్తామని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ హామీ ఇచ్చారు. బేగంపేట్ డివిజన్లో ఎండీ సలీం ఖాన్ ఆధ్వర్యంలో 100 మంది బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ కార్యకర్తలు కోటా నీలిమ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నిలిమ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు అర్హులకు ఎందుకు అందటం లేదని బీఆర్ఎస్ ప్రభుత్వంను ప్రశ్నించారు.పథకాలు ప్రవేశ పెట్టిన కెసిఆర్ ప్రభుత్వం అర్హులకు అందించడంలో విఫలమైందని ఆరోపించారు.సరైనవ్యక్తిని ఎన్నుకొని, ఆ పార్టీ ఓట్ వేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు..ఓల్డ్ కస్టమ్స్ బస్తిలో కనీసం స్వచ్ఛమైన నీరు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రిదృష్టికి తీసుకువెళ్లిన స్పందన కరువైందని మండిపడ్డారు..తాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని విమర్శించారు. మన భవిష్యత్తు కోసం కనీసం స్వచ్ఛమైన నీరు అందించలేని ప్రభుత్వాన్ని ఎందుకు భరించాలని ప్రజలకు సూచించారు.. ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అమనుల్లా ఖాన్, నాయకులు హనీఫ్ ఖాన్,ఆజాం,అజీజ్, సర్వర్ ఖాన్,నజీర్,పరశురాం,మహేష్ , ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆశీర్వదించండి... మరింత అభివృద్ధికి కృషి చేస్తా

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
- ఇతర పార్టీల మాయమాటలు నమ్మొద్దు
- కాంగ్రెస్ తో తిప్పలు తప్పవు

**కొందుర్గు,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలతో మరొకసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.కొందుర్గు మండల పరిధిలో రేగడి చిల్కమర్రి,ముట్ పుర్, చుక్క మెట్, టేకులపల్లి, ఉత్తరాస్ పల్లి, బైరంపల్లి, గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో వచ్చే ఇతర పార్టీల మాయమాటలు నమ్మొద్దు కేవలం ' కారు ' గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి కృషి చేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.యువ నాయకులు కెటిఆర్ సమావేశం ద్వారా కార్యకర్తలలో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు పోవాలని మరొకసారి ప్రభంజనం సృష్టించి విజయ కేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భీష్వ కృష్ణయ్య, వంకాయల నారాయణ్ రెడ్డి,తాండ్ర వెంకట్ రెడ్డి,జడ్పీటీసీ తనయుడురామకృష్ణ, ఎంపీపీ తనయుడు గోపాల్,వైస్ ఎంపీపీరాజేష్ పటేల్, పిఎసిస్ ఛైర్మెన్ దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి,ఎంపీటీసీ రాంరెడ్డిరెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య ,రాజా రామేశ్వర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు నర్సింహారెడ్డి, పవిత్రమ్మ, ఖాళీళ్, ఆంజనేయులు,రామచంద్రయ్య,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం

**పటాన్ చెరువిశాలభారతి :** బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు ప్రతి రోజు వివిధ గ్రామాలు, కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కూతురు కోలాన్ రాజేశ్వరి చంద్రశేఖర్ రెడ్డి, చిన్న కోడలు పల్లవి విక్రమ్ రెడ్డి, తమ్ముడి సతీమణి కల్పన మధుసూదన్ రెడ్డి, కుమారులు గూడెం సంతోష్, రెడ్డి గూడెం సందీప్ రెడ్డిలు ప్రతి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

# ఆత్మగౌరవ పట్టాభిషేకానికి విచ్చేస్తున్న ప్రధాని మోదీ స్వాగతం

**కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్**



**మేడ్చల్, విశాలభారతి:** మంగళవారం ఎల్బీ స్టేడియంలో 3 గంటలకు బీసీలకు రాజ్యాధికారం కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర బిజెపి నిర్వహిస్తున్న బీసీల ఆత్మగౌరవ సభ పార్టీలకతీతంగా ప్రతి ఒక్క పేదవాడు ఈ సభలో పాల్గొనాలని సంకల్పంతో రాజ్యాధికారం ఉంటేనే పేదవారి బతుకు మారుతుందని అని అంబేద్కర్ చెప్పిన మాటలు 75 సంవత్సరాల భారత చరిత్రలో మొదటిసారి పేద బిడ్డలారా మీరంతా ఒకటి కండి అంటూ బీసీ బిడ్డలకు రాష్ట్రానికి సీఎం మీరే అంటూ బిజెపి పార్టీ ప్రకటించడం దానిని ఆచరణలో మోడీ ప్రభుత్వం పెట్టడం చరిత్రలో నిలిచిపోయే విషయంగా భావించాలని నిజంగా అంబేద్కర్ ఆశయాలను మోదీ నెరవేర్చడం ఈనాడు తెలంగాణ పేద బిడ్డల అదృష్టంగా భావించి మన బతుకులు మనమే మార్చుకునే సమయం వచ్చిందని మోదీ సభను పేదవారి పండుగగా భావించి పేదవారు అందరం ఆ పండగలో పాల్గొనవలసిందిగా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ ప్రజలు మేడ్చల్ జిల్లాలోని ప్రజలు అందరూ పాల్గొనవలసిందిగా గుల్లపోచంపల్లి కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్ కోరారు..

# ఎన్నికల ప్రచారంలో గజ్జల నగేష్ గలగల

- **150 డివిజన్లో ప్రచారం, కారు కు ఓటేసి లాస్యనందితను గెలిపించాలని విజ్ఞప్తి**



**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని బేవరేజెస్ చైర్మన్ గజ్జల నగేష్ కంకణం కట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్జల గలగల చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. స్థానిక 150వ డివిజన్లో పలు ప్రాంతాల్లో స్థానికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి సాయన్న కూతురు లాస్య నందితను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను,కరపత్ర రూపంలో ఓటర్లకు పంచి ఓటును అభ్యర్థించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 150 డివిజన్లోని పలు కాలనీలు బస్తీలలో బిఆర్ఎస్ డివిజన్ నాయకులతో కలిసి గడప గడపకు బీఆర్ఎస్ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి తిరుగుత ప్రచారం ముమ్మరం చేశారు. లాస్య నందితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాబయ్య యాదవ్,కొండయ్య,బొట్టుశ్రీనివాస్,భాస్కర్, శంకర్,రమేష్, శివ,రాజయ్య,స్వామి,ప్రకాష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.







# శంకరన్నకు మద్దతుగా ఇంటింటిప్రచారం

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ అనుమగళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీ ప్రకారం అన్ని గ్యారెంటీలను నెరవేరుస్తుందని తెలిపారు.అమ్మలాంటి కాంగ్రెస్ ను గెలిపించుకుని మన బతుకులను మార్చుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ కాంగ్రెస్ ప్రచారంలో సుజిత్ గౌడ్ ఎక్కడ?

- **మధుయాష్కీని స్వాగతించిన మొదటి బీసీ యువనేత**
- **తీరా ఎలక్షన్ క్యాంపెయిన్‌లో కనుమరుగు..**
- **అభ్యర్థి విస్మరిస్తున్నడా?.. రెడ్డిల మధ్య నలిగి పోతుండా?**
- **సుజిత్‌కు ప్రియారిటీ ఇవ్వాలంటున్న యూత్ లీడర్లు**



**విశాల భారతి, ఎల్బీనగర్ :** ఇప్పుడు ఎల్బీనగర్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది. యాష్కీని భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ లీడర్లు, యూత్‌నాయకులు కులమతాల కతీతంగా భారీ సంఖ్యలో కాలనీల్లో ప్రచారంలో పాల్గొంటున్నారు. కానీ మొదట్లో ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా మధుయాష్కీగౌడ్ పోటీ చేస్తున్నారని, ఆయన పీసీసీ కి దరఖాస్తు చేశారన్న విషయం తెలిసిన వెంటనే ఆయన రాక ఎల్బీనగర్‌కు అవసరమని నినదించిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అత్తిలి సుజిత్‌గౌడ్ ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. అప్పుడు మధుయాష్కీ రాకను స్థానిక నాయకత్వం వ్యతిరేకించినా.. తెలంగాణ ఉద్యమ నాయకుడు మధుయాష్కీ అయితేనే సుధీర్‌రెడ్డికి దీటైన నాయకుడని, ఆయనను గెలిపించుకుంటామని కాంగ్రెస్‌పార్టీలో వాయిస్‌వినిపించిన సుజిత్ గౌడ్‌ఎందుకు ప్రచారంలో కనిపించడం లేదు? గడప గడపకు తిరిగి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేసిన సుజిత్‌సడెన్‌గా ఎందుకు సైలెంట్ అయ్యారు? ఇది ఇప్పుడు ఎల్బీనగర్‌యూత్ కాంగ్రెస్‌నాయకులు, లీడర్లు, క్యాడర్‌లో మెదులుతున్న ప్రశ్న.. అయితే అప్పుడు మధుయాష్కీ అభ్యర్థిత్వాన్ని స్థానిక రెడ్డి నేతలు ఎక్కువగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. కానీ బీసీ నేతకే అవకాశం ఇవ్వాలని సుజిత్‌పోరాడాడు. సదరు రెడ్డి నేతలతో బహిరంగంగానే విభేదించాడు. కానీ తీరా ఇప్పుడు మధుయాష్కీకి టికెట్ వచ్చి ప్రచారం చేస్తున్న క్రమంలో కనిపించడం లేదు. మధుయాష్కీ సుజిత్‌ను విస్మరిస్తున్నారా? లేక మధుయాష్కీ వెనుక ఉన్న రెడ్డి నాయకులు చేస్తున్న గ్రూప్ రాజకీయాలకు ఆయన నలిగిపోయి దూరమవుతున్నారా? అర్థం కావడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా మధుయాష్కీ గౌడ్ స్పందించి ఆది నుంచి అండగా నిలిచిన, బీసీ వాదాన్ని బలంగా వినిపించే యువ నాయకుడిని గుర్తించి ఎన్నికల ప్రచారంలో ప్రాధాన్యమిస్తే క్యాడర్‌లో ముఖ్యంగా యూత్‌లో జోష్ వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు





- **కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**
- **కాంగ్రెస్ అభ్యర్థికి పట్టులేదు.**
- **బిజెపి,జనసేన పార్టీ కి అభ్యర్థి కరువు.మాధవరం కృష్ణారావు**

**కూకట్పల్లి ,విశాలభారతి:** మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ప్రజల వద్దకు వచ్చాడా... సమస్యలను ఏనాడైనా పరిష్కారం చేశారా? అని ఎమ్మెల్యే కృష్ణారావు ప్రశ్నించారు. కూకట్ పల్లిలో కనీసం ఒక్క డివిజన్లోనైనా కనిపించడా?అలాంటి నాయకుడికి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ ఆగమవుతుందని బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్లో సుడిగాలి పర్యటన బేసిక్ స్థానిక కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు.అభివృద్ధికి ఓటు వేసి అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా సూచించారు. స్థానిక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బిజెపికి చెందిన 300 మంది కార్యకర్తలు నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు.

కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతే నగర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు సుడిగాలి పర్యటన చేస్తూ అన్ని కాలనీ అసోసియేషన్ లతో సమావేశాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాలనీ అసోసియేషన్లు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఖాళీ అవుతున్నాయని, రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీ ఆదరణ పెరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అందులో భాగంగానే 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కనీస అవగాహన లేదని, బిజెపి జనసేన పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని టిఆర్ఎస్ అభ్యర్థి దుయ్యబట్టారు. మరోవైపు అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ గులాబీ పార్టీ అధినేతను విమర్శించడం విడ్డూరమన్నారు. 60 ఏళ్ల పాలనలో చేయని అభివృద్ధిని కేవలం 10 ఏళ్ల పాలనలోనే కేసీఆర్ నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముషీరాబాద్ లో గెలిచేది బిజెపి యే..

**కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే విశ్వనాథ్..**



**ముషీరాబాద్,విశాల భారతి:** నియోజకవర్గంలో బిజెపి క్యాడర్ బలంగా ఉందని అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే విశ్వనాథ్ అన్నారు. ముషీరాబాద్ లో బిజెపి గెలుపు ఖాయమని అభ్యర్థి పూసరాజు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ముషీరాబాద్ బిజెపి ఎన్నికల ప్రచార కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గా వచ్చిన విశ్వనాథ్ అభ్యర్థి పూసరాజు, నియోజకవర్గ కన్వీనర్ రమేష్ రామ్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతి అరాచకాల కుటుంబ పాలన అని విమర్శించారు. అది ముమ్మాటికి ఫ్యామిలీ పార్టీ అని డబ్బులు సంపాదించడానికి ఆ పార్టీ అని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిన పార్టీ అని, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రస్తుతం ఫెయిల్ అయిందన్నారు. అదే పార్టీ తెలంగాణలో వస్తే అధ్వానంగా తయారవుతుందని విమర్శించారు. బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ రాష్ట్రం సర్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలకు ఎన్నికల్లో చేయవలసిన పనులపై దిశ నిర్దేశం చేశారు.

# గోల్డెన్ జూబ్లీ ఇయర్ లోగో విడుదల




**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంబిఏ విభాగం గోల్డెన్ జూబ్లీ ఇయర్ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ లోగో ను సోమవారం ఓయూలో యూజీసీ చైర్మన్ ప్రో. జగదీష్ కుమార్ ,ఓయూ వీసీ ప్రో.రవీందర్, విభాగం హెడ్ ప్రో.డి.శ్రీరాములు తో కలిసి లోగో ను విడుదల చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. ఎంబిఏ లాంటి ప్రతిష్టాత్మకంగా అయిన విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొపెసర్స్ వెంకటయ్య, మల్లేశ్, సుధాకర్ రెడ్డి,గంగాధర్,జహంగీర్, సంపత్ కుమార్, సుధ, సమున్నత,విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. రానున్న సంవత్సర కాలం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు హెడ్ ప్రో.డి.శ్రీరాములు చెప్పారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి నల్తూరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతు

**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి:** జిన్నారం మండల పరిధిలోని నల్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ నాయికోటి అనిత అశోక్, మాజీ వార్డు సభ్యులు నాయికోటి లక్ష్మణ రావు, కొర్లకుంట జీతయ్య, నగేష్ నాగరాజు, తదితరులు బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ జనార్ధన్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన సుల్తాన్ పూర్ కాంగ్రెస్ నాయకులు..**

అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, ప్రశాంత్, కుమార్, రాజ్ కుమార్, శ్రీకాంత్ అనిల్, తదితరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీతో చేరిన వారిని బీఆర్ఎస్ కండువాలు వేసి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా 58వ ఏఐఆర్ఆర్ఎఫ్ జాతీయ మహాసభ

**హైదరాబాద్,విశాల భారతి:** ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ 58వ జాతీయ మహాసభ ఘనంగా నిర్వహించారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయం లోని ఆడిటోరియం లో జరిగిన జాతీయ మహాసభకు ముఖ్య అతిథులుగా చీఫ్ మెడికల్ డైరెక్టర్ సికె వెంకటేశ్వర్లు, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ కిషోర్ బాబు, ఏఐఆర్ఆర్ఎఫ్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సాగరం శ్రీధర్, అత్వర్ సింగ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏఐఆర్ఆర్ఎఫ్ కు సేవలందించిన వై ఎన్ శాస్త్రీ ని గుర్తు చేసుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శాస్త్రి 30 సంవత్సరాలుగా సంస్థ కు చేసిన సేవలను వివరించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ మహాసభను పురస్కరించుకొని జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో చేసిన కార్యక్రమాలు చేయబోయే కార్యక్రమాలపై సమగ్ర రిపోర్ట్ ను తయారు చేయడమే కాకుండా పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించుకున్నట్లు తెలిపారు. పెండింగ్ డిమాండ్స్ పరిష్కరించాలని, పెన్షన్ పెంచాలని, మెడికల్ అలవెన్స్ 3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలపై 22 తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించుకున్నామని త్వరలోనే రైల్వే మినిస్టర్ ను కలిసి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ఆర్ఎఫ్ ప్రతినిధులు వి సుక్కప్ప, గిరిజ, కే ఎన్ స్వామి, రాజేంద్ర పాల్, కృష్ణకుమారి, ఎన్ ఆర్ సి రాజు, ప్రభు చరణ్, బాబురావు, యుగంధర్, గోపాల్ నాయుడు, షరీఫ్, హరిదాసన్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పేరుతో దోపిడీ చేస్తున్న పాలకవర్గాలు

**ఎంసిపిఐ(యు) ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్**

శేరిలింగంపల్లి,విశాలభారతి: అభివృద్ధి పేరుతో పాలకవర్గాలు రాష్ట్రాన్ని దోసుకుంటున్నారని ఎంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్ది కాయల ఓంకార్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి తన బయోడేటాను అందించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓంకార్ అశోక్ హాజరై మాట్లాడారు.గడిచిన ఇన్ని సంవత్సరాలలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో ఎంత అవినీతి పాలన జరిగిందో ప్రస్తుత బిఆర్ఎస్ పాలనను కూడా అంతే అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఐటి ప్రాంత అయినప్పటికీ ఇక్కడ ప్రభుత్వ భూములు రాష్ట్ర పరిపాలన ఖజానాకు వరంగా మారడం ఒక బాగం అయితే బిఆర్ఎస్ ప్రభుత్వ కను సన్నాళ్లలో రియల్ స్టేట్ బడ వ్యాపార సంస్థలు విదేశీ సంస్థలకు ప్రభుత్వ భూములు దారాదత్తం అయ్యాయన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ప్రజల నివాసాల కోసం వినియోగించవలసిన భూములను ఆస్తులను కొల్లగొట్టారని అన్నారు. గత కాంగ్రెస్,టిడిపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు అభివృద్ధి పేరుతో దోపిడి వర్గాలకు ప్రజల సొమ్మును దోచిపెట్టిందని, ప్రజలు ఇప్పటికైనా అభివృద్ధి పేరుతో ప్రజల ముందుకు వస్తున్న పాలకవర్గాల ధమన నీతిని, అవినీతి నెగట్టి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నూటికి 93 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సామాజిక వర్గాలకు రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవస్థను దూరం చేస్తున్న బిజెపి,బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నేతృత్వంలో రాష్ట్రంలో 50 కి పైగా సీట్లలో పోటీ చేస్తున్నామని ఇందులో ఎం సి పి ఐ యు 26 స్థానాలకు అభ్యర్థులను పోటీ చేస్తుందని ప్రజలు వారిని బలపరిచి చట్టసభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎం సి పి ఐ (యు) శేరిలింగంపల్లి నియోజక వర్గం అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రజలను ఓట్లు అడగాలంటే ఒక్క ఎంసిపిఐయు పార్టీకి మాత్రమే హక్కు ఉందని ఈ దోపిడీ అవకాశ వాద రాజకీయ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.

పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు నియోజవర్గంలో 9వేల కోట్లతో అభివృద్ధి చేశామన్న బిఆర్ఎస్ అభ్యర్థి 70 వేల డబుల్ బెడ్ రూమ్ ల దరఖాస్తులుతో ప్రజలు ఇంకా విన్నపాలు చేసుకుంటుంటే ఎక్కడ అభివృద్ధి అయిందని ఆరోపించారు. నీడలేక ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వ భూములను రక్షించి ఇళ్ల స్థలాలు ఇస్తే అభివృద్ధి అవుతుంది తప్ప, రోడ్లు పార్కులు కట్టడాలు చేస్తే కాంట్రాక్ట్ సిస్టం పేరు తప్ప అభివృద్ధి కాదని దీనికి బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. ఎంసిపిఐ (యు) పార్టీ సామాజిక వర్గ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తుందని ఈ నియోజకవర్గంలో గెలిస్తే ప్రభుత్వ భూములను రక్షించి ఇల్లు లేని నిరుపేదలకు భూములు పంచడమే మొదటి కార్యక్రమమని అవినీతి అక్రమ దారులకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజల పక్షా నుండి పోరాడుతామని అందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం యంసిపిఐ(యు) అభ్యర్థిగా ఎల్లవేళలా ప్రజల ముందు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ కుంభం సుకన్య వి తుకారాం నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు మైదం శెట్టి రమేష్,తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, పల్లె మురళి, అంగడి పుష్ప,గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు ఇ.దశరథ్ నాయక్,ఎల్,రాజు, కర్ర దానయ్య, గ్రేటర్ సభ్యులు వై.రాంబాబు,యన్.గణేష్, డి.మధు,విమల,డివిజన్ నాయకులు,జి.లలిత, గూడ లావణ్య,జి.శివాని,డి.నరసింహ,కోడిపాక రాజు,ఎండి.సుల్తానా బేగం,అరుణ,ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహుల పార్టీలను బొంద పెట్టాలి

**-దళిత బహుజన పార్టీ పిలుపు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దళిత ద్రోహుల పార్టీలను బొంద పెట్టాలని దళిత బహుజన పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దళిత జాతిని విభజించడానికి కుట్రలకు పాల్పడి రాజకీయ లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తున్న మనువాద దోపిడీ పార్టీలను సమాధి చేయాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరం సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లను తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా సమాధి చేయకపోతే బానిసత్వం తప్పదన్నారు.ఈ మేరకు ఆ పార్టీ సెంట్రల్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, ఎన్నికల కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగించారు.ఉత్తర భారత దేశంలో దళితుల విభజన రాజకీయాలకు ఈ మనువాద పార్టీలు పాల్పడినందుకే ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్టాలలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతైందని బీజేపీ పార్టీని పంజాబ్,ఢిల్లీ,తదితర రాష్టాలలో యావత్ దళిత జాతి ఆ పార్టీలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణలో ఎన్నికల్లో ఓట్లు రాబట్టడానికి దళితులను చీల్చి సామాజికంగా,రాజకీయంగా అణిచివేయడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి,పటేళ్ల కుల దురహంకారులు చూస్తున్నారని తెలిపారు. ఇక్కడ దళిత జాతిని అణిచివేసి బానిసలుగా చేసుకోవడానికి చూస్తున్నాయని చెప్పారు. జాతీయ స్థాయిలో మోడీ. అమితాషా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు సిద్ధంగా ఉన్నారని కృష్ణ స్వరూప్ ఆరోపించారు. మనువాదులు సృష్టించి పెంచి పోషించిన కొంతమంది రాజకీయ బ్రోకర్ లు, బానిస కుక్కలు రాజ్యాంగ స్ఫూర్తిని, డాక్టర్ అంబేద్కర్ స్ఫృహను దెబ్బ కొట్టడానికి పూనుకుంటున్నారని తెలిపారు. దళిత జాతి ఎన్నికలతో, పొలిటికల్ పవర్ సాధనతోనే సోషల్ జస్టిస్, రక్షణ, విముక్తి వస్తుందన్నారు. మనువాదుల విభజన రాజకీయాలకు బలైతే.. భవిష్యత్తు ఉండదని, పూర్వపు బానిసత్వం తప్పదని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు బొడుసు మహేష్ యాదవ్, పి. సాంబయ్య వడ్డెర, గంధం శంకర్ నేతకాని పాల్గొన్నారు.







# ప్రచార పర్వంలో రాజకీయ పార్టీలు

- బీఆర్ఎస్ నాయకులుకు సంబందించిన పలు ప్రాంతాలలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ సోదాలు
- బోడుప్పల్ అధ్యక్షుడు సంజీవ రెడ్డి ఇంట్లో సోదాలు..
- మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి అడ్డా ఎస్వీఎం హోటల్లో సోదాలు
- రోజువారి తనిఖీలలో భాగమే ఫ్లయింగ్ స్క్వాడ్ రాదికా

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలంలో బోడుప్పలో బీఆర్ఎస్ నాయకులకు సంబందించిన ప్రంతలలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదలు నిర్వహించారు. బోడుప్పల్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి ఇంటి వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు నిర్వహించగా ఇంటిలో ఎమి దోరక కపోవడంతో అక్కడ నుండి వెళ్ళిపోయారు. మల్లా రెడ్డి కోడలు అడ్డా ఎస్వీఎం హోటల్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ రాదిక బృందం ఆద్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. హోటల్ గదులలో డబ్బు ఎమి దోరకక పోవడంతో ,హోటల్ లో రూంమ్స్ ఎవరెవరి పేరుమీద ఉన్నాయి, ఎంత మంది ఉంటున్నారు, అన్న సమాచారం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాదికాను వివరాలు అడగగా జనరల్ తనిఖీలలో భాగంగా తనిఖీలు నిర్వహించామని ఎవిదమైన పిర్యాదులు లేవని ఎమి దోరకలేదని రోజువారిగా తనిఖీలు చేస్తూనె ఉంటామని అన్నారు. ఎస్వీఎం హోటల్ లో 3 గదులు ప్రశాంత్ అనె వ్యక్తి పై బుక్ అయి ఉన్నాయని , ఎవరెవరు వస్తున్నారనె సమాచారం లేదని తెలిసింది.



# హయత్ నగర్‌లో మద్యం పట్టివేత

**ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**

**హయత్ నగర్, విశాల భారతి:** పర్మిషన్ లేకుండా లిక్కర్ బాటిల్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఎక్సైజ్ ఆఫీసర్లు సోమవారం కేసు నమోదు చేశారు. ఎక్సైజ్‌సీఐ టి. లక్ష్మణ్ గౌడ్ వివరాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ ఆఫీసర్లు పర్మిషన్‌లేని మద్యం నిల్వల కేంద్రాలపై, రవాణాపై ఆటో నగర్, సామనగర్, కమలానగర్ లో దాడులు నిర్వహించారు. మహేశ్ అనే వ్యక్తి పల్సర్ బైక్‌పై అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. అతడి వద్ద నుంచి 7.2 లీటర్లు, బంజారా కాలనీ వద్ద సపావత్ దశరథ్ అనే మరో వ్యక్తి నుంచి 3.6 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేశామని సీఐ వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా బెల్టు షాపులను పూర్తిగా మూసివేశామని, అందుకే అక్రమంగా మద్యం బైకులపై తరలిస్తున్నారని, వీటి పై కూడా నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫంక్షన్ హాల్స్ను పక్కాగా పరిశీలించి తనిఖీలు చేస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జి. హనుమంతు పాల్గొన్నారు.





# సికింద్రాబాద్ నియోజకవర్గంలో హస్తం దూకుడు

- ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నినాదంతో ముందుకు సాగుతున్న అభ్యర్థి ఆదం సంతోష్
- కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న ఆరు పథకాలే ఆయుధం





**సికింద్రాబాద్,విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదామ్ సంతోష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ చేపట్టిన ఆరు పథకాలతో పాటు సమస్యలు మేనిఫెస్టోలో పెట్టి పరిష్కారం చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఇంటింటికి కాంగ్రెస్, హస్తం కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున మహిళలు తరలి రావడం శుభ సూచికమని అభ్యర్థి ఆదం సంతోష్ స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని గుర్తు చేశారు. అంతేకాదు ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలుగా మనందరిపై ఉందని వివరించారు. ప్రత్యేకంగా నిత్యవసర ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారని. వాటన్నిటిని నివారణ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని బౌద్ధ నగర్ డివిజన్లో పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని మార్పును కోరుకుంటున్నారని సందర్భంగా ఆదం సంతోష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ ఉమాదేవి బబ్లు చక్రం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ లో చేరిన బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మేడ్చల్ ,విశాలభారతి:** సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీ ల నుండి వలసలు భారీగా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం రావలకోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ మహేందర్ ముదిరాజ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలకు వలసలు బాగా పెరుగుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మూడోసారి కెసిఆర్ సీఎం కావడం పక్కా అని జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో నేను చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, చక్రధర్ రెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, నాగభూషణం, మహేష్, రవీందర్, ప్రవీణ్, ప్రశాంత్, లక్ష్మణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధి కోసమే సుధీర్ రెడ్డి హామీలు

- గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు
- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డి ఫైర్

**విశాల భారతి, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫతుల్ల గూడలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాయమాటలు చెప్పి, గతంలో ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఫతుల్ల గూడలో 9 వందల మంది ఇండ్ల పట్టాలు రాని బాధితులు ఉంటే, ఎమ్మెల్యే తన వర్గానికి చెందిన వారికే పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసమే సుధీర్ రెడ్డి మళ్లీ గెలిపిస్తే పట్టాలు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

